క్లుప్తంగా

4న సామాజిక పింఛన్ల పంపిణీ

చేబ్రోలు: మండలంలోని 17 గ్రామ సచివాలయాల పరిధిలో పింఛన్లను జనవరి 4న పంపిణీ చేస్తామని ఎంపీడీవో బి. బాబూరావు శనివారం తెలిపారు. జనవరి నుంచి పింఛన్‌ను ప్రభుత్వం రూ. 3వేలుకు పెంచినట్లు పేర్కొన్నారు. పింఛన్‌దారులంతా సహకరించాలని ఆయన కోరారు.

వైభవంగా శ్రీ చంద్రశేఖర స్వామి ఆర్ద్రా మహోత్సవాలు



పెదకాకాని: మండలంలోని తక్కెళ్లపాడులో శ్రీ గంగాభ్రమరాంబ సమేత చంద్రశేఖరస్వామి 81వ ఆర్ద్రా మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఐదు రోజుల పాటు జరిగే కార్యక్రమాల్లో భాగంగా నాలుగో రోజు శుభోదయంతో పూజలు ప్రారంభయ్యాయి. స్వామికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, శ్రీ అమ్మవారికి సహస్ర కుంకుమార్చన, భస్మాభిషేకం, శ్రీభద్రకాళి సమేత శ్రీ వీరభద్రస్వామికి పూజలు, లక్ష బిల్వార్చన, శ్రీవిష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం, నామ సంకీర్తన, శ్రీలలితా సహస్ర నామ స్తోత్ర పారాయణం నిర్వహించారు. చిన్నారుల కూచిపూడి, భరత నాట్యంతో పాటు సత్యహరిశ్చంద్ర ఏకపాత్రాభినయం ఆకట్టుకుంది. ఆదివారం సాయంత్రం 5 గంటలకు శ్రీస్వామికి తెప్పోత్సవం వైభవంగా నిర్వహించనున్నారు.

నాయుడు గోపీకి మూడు 'నందులు'



అమరావతి: రంగస్థలంపై నటుడిగా, దర్శకుడు, రచయితగా లక్షలాది మంది అభిమానులున్న నాయుడు గోపి మూడు నంది అవార్డులు అందుకున్నారు. ఆయనది మండలంలోని ఎండ్రాయి గ్రామం. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు గుంటూరు వేంకటేశ్వర విజ్ఞాన మందిరంలో నంది నాటకోత్సవాలు నిర్వహించారు. నాటిక విభాగంలో ఉత్తమ రచయిత, ఉత్తమ దర్శకుడుతో పాటు గంగోత్రి సంస్థ తరఫున మూడు నంది అవార్డులను కార్పొరేషన్ చైర్మన్ పోసాని కృష్ణమురళి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా నాయుడు గోపి మాట్లాడుతూ 45 ఏళ్ల ప్రస్థానంలో రెండు వేలకు పైగా పౌరాణిక, సాంఘిక నాటకాలు ప్రదర్శించినట్లు చెప్పారు. తన జీవితం నాటకానికే అంకితమని చెప్పారు. నాయుడు గోపీకి మూడు నంది అవార్డులు రావటంపై ఎమ్మెల్యే నంబూరు శంకరరావు, ఎంపీపీ మేకల హనుమంతరావు, జీడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ కోట హరిబాబు, జెడ్పీటీసీ సభ్యురాలు ఈడ్పుగంటి కరుణకుమారి, క్రోసూరు మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ వెంపా జ్వాలా లక్ష్మీనరసింహారావు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు భవిరిశెట్టి హనుమంతరావు హర్షం వ్యక్తం చేశారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడి మృతి

చింతపల్లి : రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న యువకుడు మృతి చెందాడు. గుంటూరుకు చెందిన కందుల మురళీకృష్ణ(30) కొంతకాలంగా హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ కళాశాలలో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తూ అక్కడే ఉంటున్నాడు. శుక్రవారం స్నేహితురాలు జెస్సీతో కలిసి స్కూటీపై స్వగ్రామానికి బయలుదేరాడు.మార్గంమధ్యలో నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం వింజమూరు సమీపంలోకి రాగానే వీరి స్కూటీ అదుపుతప్పి చెట్టును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో స్కూటీపై ప్రయాణిస్తున్న మురళీకృష్ణతో పాటు జెస్సీకి తీవ్ర గాయాలయ్యాయి. బాధితుల్ని స్థానికులు మాల్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లగా ..అక్కడ చికిత్స పొందుతూ మురళీకృష్ణ శనివారం మృతి చెందాడు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని దేవరకొండ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతుడి బంధువు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు చింతపల్లి ఏఎస్ఐ చంద్రారెడ్డి తెలిపారు.

బ్రాహ్మణులకు పోటీ చేసే అవకాశం కల్పించాలి



నగరంపాలెం: బ్రాడీపేటలోని ఓ హోటల్‌లో ఏపీ రాష్ట్ర బ్రాహ్మణ సంఘాల నాయకుల సమావేశం శనివారం నిర్వహించారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో రాజకీయ పార్టీలు బ్రాహ్మణులకు చట్టసభలకు పోటీ చేసేలా అవకాశం కల్పించాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. త్వరలో జిల్లా నియోజకవర్గ బ్రాహ్మణ సంఘాలతో ఐక్యవేదికను విజయవాడలో నిర్వహించనున్నారు. సమావేశంలో రాష్ట్ర నాయకులు కొప్పవరపు బలరామ కృష్ణమూర్తి, ముత్తనపల్లి శివకృష్ణప్రసాద్, సి.రఘురామయ్య, కాకుమాను సిద్ధాంతి, తుళ్లూరు ప్రకాష్, బృందావనం వెంకటరమణ దీక్షితులు, నందిరాజు పాండురంగారావు పాల్గొన్నారు.

సీఆర్ నగర్‌లో డాక్టర్ వైఎస్సార్ విగ్రహావిష్కరణ



విగ్రహావిష్కరణలో ఎమ్మెల్సీ అప్పిరెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త కిరణ్‌కుమార్

గుంటూరు రూరల్: చౌడవరంలోని సీఆర్ నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ వైఎస్సార్ విగ్రహాన్ని శనివారం వైఎస్సార్ సీపీ నేతలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శాసనమండలి విప్ లేళ్ల అప్పిరెడ్డి మాట్లాడుతూ రైతు బాంధవుడు, విద్య వైద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చిన మహానాయకుడు, నేటికి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉన్న నేత దివంగత ముఖ్యమంత్రి వైఎస్. రాజశేఖరరెడ్డి అని పేర్కొన్నారు. ఆయన కుమారుడు ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాల పథకాలతో ప్రతి కుటుంబాన్నీ ఆర్థికంగా అభివృద్ధి చేశారని తెలిపారు. ప్రత్తిపాడు నియోజకవర్గం సమన్వయకర్త బలసాని కిరణ్‌కుమార్ మాట్లాడుతూ జగనన్న ఆశీస్సులతో నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని, ప్రజలంతా తనను ఆశీర్వదించాలని కోరారు. నగర మేయర్ కావటి మనోహర్‌నాయుడు మాట్లాడుతూ 26వ డివిజన్ అభివృద్ధికి కృషిచేస్తానని తెలిపారు. స్థానిక కార్పొరేటర్ శ్యామల వెంకటరమణాదేవి ఎప్పటికప్పుడు డివిజన్ అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు, అభివృద్ధి కార్యక్రమాలను తెలియజేస్తూనే ఉన్నారని చెప్పారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ఏరువ సాంబిరెడ్డి, శ్యామల బ్రహ్మారెడ్డి, ఆర్ అండ్ బీ కార్పొరేషన్ డైరెక్టర్ పిల్లి మేరి, మిర్చి యార్డు డైరెక్టర్ బి. వెంకటేశ్వరరావు(ఇంద్ర), క్లస్టర్ కన్వీనర్లు ఏటుకూరి విజయసారథి, దుగ్గెంపూడి బాల అంజిరెడ్డి, స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు, పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడలను ఆదరించడం ప్రతి ఒక్కరి బాధ్యత

ఎమ్మెల్యే నంబూరు శంకరరావు



ఎడ్ల యజమానికి షీల్డ్ అందజేస్తున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

పెదకాకాని: రోజురోజుకూ ఆదరణ తగ్గుతున్న గ్రామీణ క్రీడలు, కళల్ని ఆదరించి ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పెదకూరపాడు శాసనసభ్యుడు నంబూరు శంకరరావు తెలిపారు. మండలంలోని కొప్పురావూరులో జరుగుతున్న జాతీయ స్థాయి ఒంగోలు జాతి ఎడ్ల బండ లాగుడు ప్రదర్శనలు శనివారానికి నాలుగో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ గ్రామీణ క్రీడల, కళల్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. పోటీలను నిర్వహిస్తున్న పీఏసీఎస్ చైర్‌పర్సన్ తోట శ్రీనివాసరావును అభినందించారు. బల ప్రదర్శనకు ఎడ్ల జతలతో వచ్చిన రైతులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. తొలుత ఎడ్ల జత యజమానిని సన్మానించి, మెమెంటో అందజేశారు. అనంతరం ఎడ్ల బండ లాగుడు పోటీల్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు కామినేని శ్రీనివాసరావు, స్థానిక నాయకులు, ఎడ్ల యజమానులు పాల్గొన్నారు.

సబ్ జూనియర్స్ విభాగంలో 15 జతల బల ప్రదర్శన

నాలుగో రోజు శనివారం సబ్ జూనియర్ కేటగిరిలో 15 జతలు పాల్గొన్నాయి. వాటిలో ఎడ్లు లాగిన దూరం ఆధారంగా తొమ్మిది జతలకు వరుసగా మెమెంటోలు, నగదు బహుమతులు అందజేశారు. కడప జిల్లా, పొద్దుటూరు మండలం, కల్లూరు గ్రామానికి చెందిన పెరుమాళ్ల శివకృష్ణ యాదవ్ ఎడ్ల జత 20 నిమిషాల్లో 3581 అడుగుల దూరం లాగి ప్రథమ బహుమతిని కైవసం చేసుకుంది. కర్నాటక రాష్ట్రం,రాయచూర్ ఏరియా పల్కందొడ్డికి చెందిన కాజా హుసేన్ ఎడ్ల జత 3576.4 అడుగుల దూరం లాగి ద్వితీయ బహుమతి, నంద్యాల జిల్లా, పెదకట్నాలకు చెందిన బోరెడ్డి కేశవరెడ్డి ఎడ్ల జత 3492.10 అడుగుల దూరం లాగి తృతీయ స్థానంలో నిలిచాయి. ఈ కేటగిరిలో 9వ జత వరకూ రూ. 70 వేల నుంచి రూ. 8వేల వరకు నగదు బహుమతులు అందజేశారు. ఆదివారం జూనియర్స్ విభాగంలోనూ, సోమవారం సీనియర్స్ విభాగంలోనూ పోటీలు జరుగుతాయని నిర్వాహకుడు తోట శ్రీనివాసరావు తెలియజేశారు.

ఆత్మస్థైర్యం, పట్టుదలతో దివ్యాంగులు రాణించాలి



కొరిటిపాడు: ఆత్మస్థైర్యం, పట్టుదలతో దివ్యాంగులు రాణించాలని వేద సీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసి ధర్మచరణ్ తెలిపారు. స్వర్ణభారతీనగర్‌లోని దాక్షిణ్య దివ్యాంగుల శిక్షణ సంస్థ 28వ వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మచరణ్ మాట్లాడుతూ దివ్యాంగులకు దాక్షిణ్య సంస్థ సేవల్ని కొనియాడారు. సంస్థ వ్యవస్థాపకులు టి.వి.రావు మాట్లాడుతూ గత 28 ఏళ్లుగా దివ్యాంగులకు సంస్థ సేవల్ని అందిస్తున్నట్లు తెలిపారు. గుంటూరు రూరల్ మండలాలకు చెందిన నలుగురు దివ్యాంగులకు ఉచితంగా వీల్ చైర్స్, శ్రీ శారదానికేతన్ ఓరియంటల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు 15 బెంచీలను అందజేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో టొబాకో బోర్డ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీధర్, సెంట్రల్ జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ విల్సన్, జనవిజ్ఞాన వేదిక చైర్మన్ లక్ష్మణ్‌రెడ్డి, కార్పొరేటర్ స్మిత పద్మజ, అడకా శ్రీనివాసరావు, వికాస్ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ శంకరరావు, మల్లేశ్వరరెడ్డి, దాక్షిణ్య ప్రధాన కార్యదర్శి రాము, డైరెక్టర్ పల్లవి, ప్రిన్సిపాల్ బి. అరుణశ్రీ, బాషి ,అశోక్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అందుబాటులో ఉంటా... ఆశీర్వదించండి !



సమావేశంలో మాట్లాడుతున్న సమన్వయకర్త కిరణ్‌కుమార్

ప్రత్తిపాడు నియోజకవర్గ సమన్వయకర్త కిరణ్‌కుమార్

గుంటూరు రూరల్: నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, ప్రతి కుటుంబంలో ఒక బిడ్డగా ఉంటానని ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త బలసాని కిరణ్‌కుమార్ తెలిపారు. ఏటుకూరులోని వైఎస్సార్ సీపీ నియోజకవర్గం కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన పెదనందిపాడు మండల వైఎస్సార్ సీపీ నాయకుల సమావేశంలో ఆయన నేతలతో మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ఆశీర్వదించి తనను రానున్న ఎన్నికల్లో ప్రత్తిపాడు నియోజకవర్గంనుంచి పోటీ చేసేందుకు పంపారని, నియోజకవర్గంలోని ప్రజలు కూడా తనను ఆశీర్వదించాలని ఆయన కోరారు. ప్రత్తిపాడును గెలిపించుకుని జగనన్నకు గిఫ్ట్‌గా ఇచ్చేందుకు, మనమంతా సైనికుల్లా పని చేద్దామని పిలుపునిచ్చారు. జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రతి కుటుంబానికీ అందించిన లబ్ధిని గుర్తు చేశారు. జగనన్న మాత్రమే పేదల కుటుంబాల్లో వెలుగులు నింపగలడని తెలిపారు. చంద్రబాబు అతని దత్త పుత్రుడు కలసి ప్రజల్ని మోసం చేసేందుకు కల్లబొల్లి కబుర్లు చెబుతున్నారన్నారు. అయినా ప్రజలు వారి మాటలు నమ్మే పరిస్థితిలో లేరని చెప్పారు. గత 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు ప్రజలకు చేసిందేమిలేదని, జగనన్న చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల్ని కాపీ కొట్టి కుట్రలు పన్నుతున్నాడని విమర్శించారు. చంద్రబాబును, అతని తొత్తు పార్టీల్ని ప్రజలు నమ్మవద్దని చెప్పారు. రానున్న ఎన్నికల్లో జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకునేందుకు వైఎస్సార్ సీపీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. రానున్న మూడు నెలలు ఎంతో కీలకమని ప్రతి నాయకుడు, కార్యకర్తా ప్రజలకు చేరువగా ఉండి ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని సూచించారు. ప్రజలకు సంక్షేమ పథకాలు ఏ విధంగా అందుతున్నాయో పరిశీలించాలని తలిపారు. తాను ఎల్లపుడూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రత్తిపాడు నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ జెండాను మరోసారి ఎగరవేసేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. మరోసారి జగనన్న ముఖ్యమంత్రిని చేసుకునేందుకు ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో పెదనందిపాడు మండల వైఎస్సార్ సీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

రేపు తక్కెళ్లపాడులో బజరంగ్ నేత్రజ్యోతి కళ్లజోళ్ల పంపిణీ

బజరంగ్ ఫౌండేషన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అంబటి మురళీకృష్ణ



పెదకాకాని: దృష్టిలోపం సమస్య మాత్రమే కాదు.. మనిషికీ ప్రపంచానికీ మధ్య అడ్డుగోడ వంటిదని, దీన్ని పటాపంచలు చేసేందుకు బజరంగ్ ఫౌండేషన్ నేత్రజ్యోతి పేరుతో నిర్విరామ కృషిని కొనసాగిస్తున్నామని వ్యవస్థాపకులు అంబటి మురళీకృష్ణ శనివారం తెలిపారు. లోకం చూడగలిగే అవకాశం దేవుడు అందరికీ ఇచ్చినా అనేక కారణాలతో పలువురు కంటి సంబంధిత లోపాలతో సతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక స్తోమత లేని వెనుకబడిన వర్గాల ప్రజలు కంటి సమస్యలతోనే జీవితాన్ని ఈడుస్తుండగా, మరికొందరు వైద్యంపై సరైన అవగాహన, చికిత్స విధానాల గురించి తెలియక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు.ఈ పరిస్థితుల్ని అధ్యయనం చేసిన బజరంగ్ నేత్రజ్యోతికి శ్రీకారం చుట్టిందని వివరించారు. పేదల మనోభావాల్ని కూడా పరిగణలోకి తీసుకుని, ఎక్కడ ఉండే వారికి అక్కడే, వారి ముంగిటకు నేత్రజ్యోతి శిబిరాల ద్వారా వైద్య పరీక్షలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం వారి గ్రామంలోనే కళ్లజోళ్లను కూడా అందిస్తున్నట్లు చెప్పారు. డిసెంబరు 27న పెదకాకాని మండలంలోని తక్కెళ్లపాడులో బజరంగ్ జగన్నామ సంక్షేమ సంగమంలో భాగంగా నిర్వహించిన నేత్ర జ్యోతి శిబిరంలో అవసరమైన వారికి వారి లోపం ఆధారంగా వ్యక్తిగత కళ్లజోళ్లను సిద్ధం చేశామని పేర్కొన్నారు. జనవరి 1వ తేదీ సాయంత్రం 3 గంటల నుంచి 6 గంటల వరకూ తక్కెళ్లపాడులో కళ్లజోళ్లను పంపిణీ చేస్తామని మురళీకృష్ణ తెలిపారు. ఆయా గ్రామాల్లో అందుబాటులో ఉండి కళ్లజోళ్లను పొందాలని ఆయన సూచించారు.

దేశాభివృద్ధిలో యువత భాగస్వాములు కావాలి



సమావేశంలో మాట్లాడుతున్న పారిశ్రామికవేత్త రావి రమేష్

గుంటూరు రూరల్: దేశాభివృద్ధిలో యువత భాగస్వాములు కావాలని ఆర్‌వీఆర్‌జేసీ ఇంజినీరింగ్ కళాశాల అధ్యక్షుడు డాక్టర్ ఆర్. శ్రీనివాస్ సూచించారు. చౌడవరంలోని కళాశాలలో శనివారం భారత ప్రధాని నరేంద్ర మోడీ ఇటీవల ప్రారంభించిన వికసిత్ భారత్ -2047 కార్యక్రమాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుని నూతన ఆలోచనలతో ముందుకు సాగాలని సూచించారు. వికసిత్ భారత్ కార్యక్రమ ముఖ్య ఉద్దేశాన్ని, దానివల్ల దేశానికి చేకూరే ప్రయోజనాన్ని పారిశ్రామికవేత్త రమేష్ రావి వివరించారు. విద్యార్థులంతా సమష్టి ఆలోచనలతో చర్చించుకుంటే అద్భుతాలు సృష్టించవచ్చని తెలిపారు. అభివృద్ధి చెందిన అగ్రదేశాలతో సమాన స్థాయిలో భారతదేశాన్ని ఉంచేందుకు భాగస్వాములవ్వాలని చెప్పారు. మారుమూల గ్రామీణ ప్రాంతాల విద్యార్థుల్ని ప్రోత్సహించేందుకు వికసిత్ భారత్ కార్యక్రమం మంచి వేదిక అని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఆర్. గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కె. కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శ్రీనివాస్, డైరెక్టర్ డాక్టర్ కె. రవీంద్ర, ఏవో డైరెక్టర్ డాక్టర్ ఎస్.వి. శ్రీనివాస్, డాక్టర్ ఎం.వి.పి. చంద్రశేఖర్, డాక్టర్ రాధిక, డాక్టర్ స్వర్ణ పాల్గొన్నారు.

రేపు ఆచార్య అప్పాజోస్యుల జన్మదినోత్సవ సభ

గుంటూరు వెస్ట్: ఆచార్య అప్పాజోస్యుల సత్యనారాయణ జన్మదినాన్ని పురస్కరించుకుని సోమవారం సాయంత్రం 6:30 గంటలకు స్థానిక లక్ష్మీపురంలోని త్యాగరాజ సాంస్కృతిక సంఘంలో సన్మానంతో పాటు గ్రంథావిష్కరణ నిర్వహించనున్నట్లు 'సంస్కృతి' సాంస్కృతిక సంస్థ వ్యవస్థాపకులు సర్రాజు బాలచంద్ర శనివారం తెలిపారు. ఈ సందర్భంగా అప్పాజోస్యుల రచించిన వసుంధరావృత్త తారావళి గ్రంథావిష్కరణ, కవి మోదుగుల రవికృష్ణ రచించిన సారస్వత భాస్కర సన్మాన సంచికను ఆవిష్కరిస్తారని తెలిపారు. తెలుగు విశ్వవిద్యాలయ మాజీ ఉప సంచాలకులు అనుమాండ్ల భూమయ్య, రచయిత పిన్నమనేని మృత్యుంజయరావు తదితర ప్రముఖులు హాజరవుతారని బాలచంద్ర పేర్కొన్నారు.

వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కమిటీల నియామకం

పొన్నూరు: వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు , రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని మండల/ క్లస్టర్ పార్టీ కమిటీలను నియమించారు. ఈమేరకు కేంద్ర కార్యాలయం నుంచి శనివారం ఉత్తర్వులు వెలువడ్డాయి. పొన్నూరు పట్టణ అధ్యక్షుడిగా ఎం.ఎ. మహమూద్, ఉపాధ్యక్షులుగా వట్టిప్రోలు రంగారావు, మంద్రు వెంకటరత్నం, ట్రెజరర్‌గా నాగసూరిప్రతాప్, ప్రధాన కార్యదర్శిగా మల్లెల రాజు, నయీమ్‌బాషా, కొలగాని రమేష్, కార్యదర్శులుగా ముప్పా శ్రీనివాసరావు, గొడవల్లి గంగాధర్, అబ్దుల్ ఖాజా మొహిద్దీన్, కుట్ల భవాని, కారుమంచి విజయకుమార్, వేల్పూరి రామ్‌ప్రసాద్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా గోపిశెట్టి శ్రీనివాసరావు, ఆలూరి శ్రీనివాసరావు జంపని శ్రీధర్, చొప్పర రవిబాబు, యాసంగి శంకర్, మోపర్తి కమలమ్మ, షేక్ షర్మిల, గేరా కుమారి, వేముల వెంకటేష్ గుప్తా, గొలగాని నాగరాజు నియమితులయ్యారు.

- పొన్నూరు మండల అధ్యక్షుడిగా రుద్రపాటి ఆదిశేషులు, ఉపాధ్యక్షులుగా వడలిశెట్టి శివనాగులు, డొక్కు నవీన్, కోశాధికారిగా రఘురామ్ సాగర్, ప్రధాన కార్యదర్శులుగా ఎల్.పిచ్చిరెడ్డి, పెరవల్లి మస్తాన్‌రావు, కొండా సాయి, కార్యదర్శులుగా మాధవరెడ్డి శ్రీనివాస్, నాగిశెట్టి శ్రీనివాసరావు, పఠాన్ దిల్‌హర్ బాషా, చిలక సుధాకర్, అన్నవరపు వినోద్, దాసరి శివరామకృష్ణ, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా ఉప్పడపు సుకన్య, అన్నె సారిక, పాల్ రాజు, కంచల క్రాంతి, ఎస్.రవీంద్రనాథ్, వడ్రాణం సుధాకర్, కొండమూడి సుధాకర్, ముద్రబోయిన బ్రహ్మయ్య, ఖాదర్ మస్తాన్‌వలి నియమితులయ్యారు.
- పెదకాకాని మండల అధ్యక్షుడిగా సీహెచ్.మురళీమోహన్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా చిల్లా వెంకటేశ్వరరావు, ఆరీఫ్, ట్రెజరర్‌గా గొల్ల శ్యామ్‌ముఖర్జీ, ప్రధాన కార్యదర్శులుగా ఆలపాటి రాఘవ, బత్తుల ప్రసాద్, బడ్డెపూడి రమేష్, బుల్లా మల్లేశ్వరరావు, ఆళ్ల శ్రీనివాసరావు, పిట్టు రుద్రారెడ్డి, చిలుకా పూర్ణయ్య, శ్యామలా బ్రహ్మారెడ్డి, కూసం తిరుమలరెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా ఎం.పద్మాకర్, మురికిపూడి ఆదిలక్ష్మి, పలని కోటేశ్వరమ్మ, ఈపూరి విజయకుమార్, బండి మరియమ్మ, దంతల శివపార్వతి, షేక్ టైసిన్, చెన్నుపాటి శివకుమారి, తాడిశెట్టి రామకృష్ణ నియమితులయ్యారు.
- చేబ్రోలు మండల అధ్యక్షుడిగా పెదమస్తాన్‌వలి, ఉపాధ్యక్షులుగా వెన్నా రంగారెడ్డి, పచ్చిగళ్ల సుబ్బారావు, కోశాధికారిగా మద్ది సాయి, ప్రధాన కార్యదర్శులుగా బాణాల విజయకుమార్, దొడ్డక బాలకృష్ణ, అల్లం వెంకటప్రసాద్, కార్యదర్శులుగా అన్నదాసు వెంకటేశ్వర్లు, తొలుసూరి ఏడుకొండలు, దానబోయిన గోపి, తంగెపు మస్తాన్‌రావు, కోనంకి జయవాణి, షేక్‌జాని, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా భవనం పుల్లారెడ్డి, మక్కె వెంకటేష్, దాసరి ప్రేమ్ బాబు, షేక్ గోరె, కావూరి పోతురాజు, భూమిరెడ్డి సాంబిరెడ్డి, అద్దంకి సుబ్రహ్మణ్యం, దమ్ము మణెమ్మ, శంకవరపు బ్రహ్మయ్య నియమితులయ్యారు.

టెన్త్ విద్యార్థులకు జగనన్న విద్యాజ్యోతి పంపిణీ



కొత్తరెడ్డిపాలెం హైస్కూలులో స్టడీ మెటీరియల్‌తో పదో తరగతి విద్యార్థులు



నారాకోడూరు హైస్కూలులో స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తున్న జెడ్పీ వైస్ చైర్మన్ అనూరాధ

చేబ్రోలు: మండలంలోని పలు హైస్కూళ్లలో శనివారం పదో తరగతి విద్యార్థులకు జగనన్న విద్యాజ్యోతి స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. నారాకోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బత్తుల అనూరాధ 184మంది విద్యార్థులకు బుక్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లాలోని 38,226 విద్యార్థులకు ఉత్తమ ఫలితాలు సాధించడం కోసం ఉచితంగా విద్యాజ్యోతి బుక్స్‌ను అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవో సుబ్బారావు, విద్యా కమిటీ చైర్మన్ అంకమ్మరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

- మండల పరిధిలోని కొత్తరెడ్డిపాలెం కేసీ హైస్కూలులో శనివారం పదో తరగతి విద్యార్థులకు జగనన్న విద్యాజ్యోతి బుక్స్ పంపిణీ చేశారు.
- వేజండ్ల జెడ్పీ హైస్కూలులో జరిగిన 'ఆడుదాం ఆంధ్రా' కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ అనూరాధ పాల్గొన్నారు. విద్యార్థులతో కలసి కొద్దిసేపు షటిల్ ఆడారు. స్థానిక నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడాకారులకు 'ఆడుదాం ఆంధ్రా' వరం



క్రీడల ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎంపీపీ పద్మావతి, జెడ్పీటీసీ సభ్యుడు సుబ్బారావు



నంబూరు వీవీఐటీలో క్రికెట్ ఆడేందుకు చేరుకున్న క్రీడాకారులు

గుంటూరు రూరల్: 'ఆడుదాం ఆంధ్రా' పోటీలు గ్రామీణ క్రీడాకారులకు గొప్ప వరమని రూరల్ మండలం జెడ్పీటీసీ సభ్యుడు తుమ్మల సుబ్బారావు, ఎంపీపీ ఇంటూరి పద్మావతి పేర్కొన్నారు. మండలంలోని వెంగళాయపాలెంలో శనివారం క్రికెట్ పోటీల్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ క్రీడల ద్వారా ఆరోగ్యంతో పాటు ప్రభుత్వ కొలువుల్లో రిజర్వేషన్లు పొందవచ్చని విద్యార్థులకు సూచించారు. ఎంపీపీ మాట్లాడుతూ మట్టిలోని మాణిక్యాలను వెలికితీసి, వారిని పూర్తిస్థాయి క్రీడాకారులుగా శిక్షణ ఇచ్చి, జాతీయ, అంతర్జాతీయ జట్లలో స్థానం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గతంలో ఎన్నడూ జరగని విధంగా యువతలో క్రీడా స్ఫూర్తిని కలిగిస్తూ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సీఎం వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఆదినారాయణ, ఈవోపీఆర్డీ శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి మీటా ఆంజనేయప్రసాద్, మిర్చి యార్డ్ డైరెక్టర్ బి. వెంకటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ కన్వీనర్ వెంకటరావు, గ్రామ సర్పంచ్ లలిత కుమారి, పీఈటీలు కె. వెంకటేశ్వరరావు, జి. నాగిరెడ్డి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

పెదకాకానిలో..

గ్రామీణ ప్రాంతాల యువకుల్లో దాగున్న క్రీడా ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్రహించేందుకు 'ఆడుదాం ఆంధ్రా' ఆటల పోటీలు దోహదపడతాయని వీవీఐటీ ప్రిన్సిపాల్ డాక్టర్ వై. మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. నంబూరులోని వీవీఐటీ కళాశాల క్రీడా ప్రాంగణంలో క్రికెట్ ఆడేందుకు మండలంలోని అనుమర్లపూడి, తంగెళ్లమూడి, వెంకటకృష్ణాపురం గ్రామాల ప్రజలు అక్కడకు చేరుకున్నారు. పోటీల్ని ప్రిన్సిపాల్ టాస్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ యువకులంతా పోటీల్లో ప్రతిభను ప్రదర్శించి ఉత్తమ క్రీడాకారులుగా ఎదగాలని సూచించారు. మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోనూ శనివారం కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బాడ్మింటన్, క్రికెట్ పోటీలు నిర్వహించారు.

సందడిగా లయోలాలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



పూర్వ విద్యార్థులతో పాఠశాల యాజమాన్యం

గుంటూరు రూరల్: లయోలా స్కూలులో విద్యాభ్యాసం చేసి ఉన్నత స్థానాల్ని అధిరోహించిన విద్యార్థులు ఏటా కలుసుకుని వేడుకలు చేసుకోవడం సంతోషకరమని లయోలా పాఠశాల సుపీరియర్ కరస్పాండెంట్ రెవరెండ్ ఫాదర్ డాక్టర్ పోతిరెడ్డి ఆంథోని తెలిపారు. నల్లపాడులోని లయోలా పాఠశాలలో శనివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుకున్న పాఠశాలని మరిచిపోకుండా, ఏటా వచ్చి నేటి విద్యార్థులకు ఎన్నో మార్గదర్శకాల్ని అందిస్తున్న పూర్వ విద్యార్థుల్ని అభినందించారు. ప్రిన్సిపాల్ రెవరెండ్ ఫాదర్ బి. సురేష్‌కుమార్ మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు తమ అమూల్యమైన సమయాన్ని పాఠశాలకు కేటాయించి విద్యార్థులు అభ్యున్నతికి కృషి చేయడం సంతోషకరమని తెలిపారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతుల్ని అలరించాయి. పూర్వ విద్యార్థులు తమ ఉపాధ్యాయులను సన్మానించారు. పూర్వ విద్యార్థులకు క్రీడా పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్, హాస్టల్ డైరెక్టర్ రెవరెండ్ ఫాదర్ పి. నరేష్, రెవరెండ్ ఫాదర్ మరియప్రసాద్, పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు కృష్ణారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ రమేష్, ప్రసాద్, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

డేటా సైంటిస్ట్‌లకు ఉజ్వల భవిష్యత్



చేబ్రోలు: డేటా సైంటిస్ట్‌లకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని చెన్నైలోని డీఎస్ఈజీ టెక్ మెడోస్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్, డేటా సైంటిస్ట్ డాక్టర్ ఈడీ బూబలన్ తెలిపారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలో ఎండ్ టు ఎండ్ డేటా సైన్స్ అనే అంశంపై రెండు రోజుల జాతీయస్థాయి వర్క్‌షాప్ ముగింపు కార్యక్రమం శనివారం నిర్వహించారు. బూబలన్ మాట్లాడుతూ ఈ-కామర్స్, ఐటీ రంగ సంస్థల్లో డేటా సైంటిస్ట్‌ల కొరత ఉందని చెప్పారు. మ్యాథమెటిక్స్, స్టాటిస్టిక్స్, ప్రాబబిలిటీ వంటి స్పెషలైజేషన్లు చదివి స్టాటిస్టికల్ అనాలిసిస్ సిస్టమ్, హడూప్ వంటి తదితర సాఫ్ట్‌వేర్ ప్రోగ్రామ్‌లలో శిక్షణ పొందితే డేటా సైంటిస్ట్ నైపుణ్యాలు సొంతం చేసుకోవచ్చని పేర్కొన్నారు. డేటా సైంటిస్ట్ వినోత్ కుమార్ మాట్లాడుతూ మేథమేటిక్స్, స్టాటిస్టిక్స్ రంగాలలో పరిశోధనలు పెరిగినట్లెతై మానవాళికి ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయని వివరించారు.